

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

**ప్రజాశక్తి - కడప**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వ్యాపితంగా నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్‌ను ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మొదటి అదనపు జిల్లా జడ్జి, ఇన్‌ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సి. ఎన్. మూర్తి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత విజ్ఞప్తి చేశారు. స్పెషల్ లోక్ అదాలత్‌లో కుటుంబ తగదాలకు సంబంధించిన కేసులు, వినియోగదారులకు సంబంధించిన కేసులు, ఐపిఆర్ కు సంబంధించిన కేసులను మాత్రమే రాజీ చేసుకోవచ్చున్నారు. పూర్తి సమాచారం కోసం 08562-258622, 244622లలో సంప్రదించాలన్నారు.

## తెలుగుగంగ స్థిరీకరణకు
# కసరత్తు!



- రూ.28 కోట్ల కాల్వల పెండింగ్ పనుల్లో కదలిక
- భూసేకరణకు రూ.6.3 కోట్లు కేటాయింపు
- 1.58 లక్షల ఎకరాలకు సాగునీటి కల్పన
- 2024 పూర్తి దిశగా పనుల జోరు



**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన బ్రహ్మసాగర్ స్థిరీకరణ కసరతు0.2 జోరందుకుంది. తెలుగుగంగ ఇంజినీరింగ్ యంత్రాంగం పెండింగ్ పనులపై దృష్టి సారించింది. కుడి, ఎడమ కాల్వల్లోని పెండింగ్ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా ఎంచుకుంది. ఆర్నెళ్ల కింద కుడి, ఎడమ కాల్వల్లో పెండింగ్ పనులకు రూ.28 కోట్లతో టెండర్లు పిలిచింది. రూ.6.3 కోట్లను భూసేకరణకు కేటాయించింది. ప్రధానంగా ఎడమ కాల్వలో భాగమైన పోరుమామిళ్ల-బద్వేల్ కాల్వ పనులు పరుగులు పెడు తుండడం ఆశలు రేపుతోంది. జిబిసి, ఒబిసి కాల్వల పెండింగ్ పనులు దశాబ్దాలుగా వేధిస్తున్న సంగతి తెలిసిందే. మొదటగా కుడి, ఎడమ కాల్వల్లోని పెండింగ్ పనుల బిట్లను గుర్తించింది. పెండింగ్ పనుల బిట్లను పూర్తి చేయడమే లక్ష్యంగా సాగుతోంది. జిబిసి, ఒబిసి కెనాల్ పనుల్ని సకాలంలో పూర్తి చేయగలిగితే 30 వేల ఎకరాలు ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది. ఫలితంగా తెలుగుగంగ రిజర్వాయర్ కింద పూర్తి స్థాయిలో సాగు నీటిని అందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిబిసి కింద 20 వేల ఎకరాలు, ఒబిసి కింద 10 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు నోచుకునే అవకాశం ఉంది.బ్రహ్మసాగర్ రిజర్వాయర్ కింద సాగులో ఉన్న 96,500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా కలవనున్న 30 వేల ఎకరాల ఆయకట్టు కారణంగా 1.30 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బ్రహ్మసాగర్ రిజర్వాయర్ పరిధిలోని 1.58 లక్షల ఆయకట్టు లక్ష్యాన్ని సుమారుగా అందుకునే దిశగా కదులుతోంది. 2024 డిసెంబర్ నాటికి బ్రహ్మసాగర్ రిజర్వాయర్ కాల్వల పెండింగ్ పనుల్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కదులుతున్న నేపథ్యంలో ఆయకట్టు రైతాంగంలో ఆసక్తి నెలకొంది.

## రూ.కోట్లు విలువైన
# ప్రభుత్వ స్థలాలు కబ్జా

- పాలకుల అండదండలతో ఆక్రమణ
- విచ్చలవిడిగా వెలసిన దుకాణాలు
- పట్టని అధికారులు

**రెండో భద్రాద్రిగా పేరుగాంచిన ఒంమిట్టలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. పాలకుల అండదండలతో కొందరు యథేచ్ఛగా ఆక్రమించుకుని దుకాణాలను నెలకొల్పుతున్నారు. ఇన్నీ తెలిసినా ఏమీ చేయలేని స్థితిలో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.**



కడప-చెన్నై ప్రధాన రహదారి సమీపంలో ఉప్పరపల్లి వద్ద వెలసిన వస్త్ర దుకాణం

**ప్రజాశక్తి-ఒంటిమిట్ట (సిద్ధవటం)**

మండలంలో పరిధిలోని కడప-చెన్నై రహదారి ఉప్పరపల్లె గ్రామ సమీపన రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 936లో కొందరు స్థానికు నాయకులు బడా రాజకీయ నాయకుల అండదండలతో ఆక్రమించుకుని పట్టణాలకు ధీటుగా షాపింగ్ మాల్స్‌ను నిర్మించుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఉప్పరపల్లిలోని కొందరు బడా వస్త్ర వ్యాపారులు పేదలకు అందాల్సిన ప్రభుత్వ స్థలాలను పక్కాగా ప్రణాళిక రచించి బినామి పేర్లతో కోట్లు విలువజేసే స్థలాల్లో పెద్దపెద్ద భవంతులను నిర్మించుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అదే ఇళ్లు లేని పేదలు ఇంటి నివేశన స్థలాల కోసం దరఖాస్తు చేసుకుని, కాళ్లు అరిగేటట్లు రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరిగినా కనికరించని అధికారులు అదే బడా వ్యాపారవేత్తలు ఆక్రమించుకుంటే పట్టీపట్టనట్లుగా వ్యవహించడం శోచనీయం. వారికి ఎలాంటి నిబంధనలు వర్తించవు. ఒకొక్కరు సుమారు పది నుంచి 50 సెంట్ల వరకు ఆక్రమించుకుని భవంతులు నిర్మించుకుని వ్యాపారాలు సాగిస్తూ కోట్లు ఆర్జిస్తున్నారు. పేదలు నిలువ నీడ లేని పేదలకు ప్రభుత్వ స్థలాల్లో పూరిగుడిసెలు నిర్మించుకుంటే కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా సంబంధితాధికారులు జోక్యం చేసుకుని కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుని ఇళ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

### అధికారులు ఏమన్నారంటే..

ఉప్పరపల్లిలో నిర్మించిన భవంతులపై విచారించి నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తహశీల్దార్ శంకర్‌రావు పేర్కొన్నారు. నిబంధనలు విరుద్ధంగా నిర్మించి ఉంటే చట్టరీతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే గ్రామసచివాలయ పంచాయతీ కార్యదర్శికి పూర్తి సమాచారం అందించాలని ఆదేశాలు జారీ చేశామని ఎంపిడిఒ పులిరామ్‌సింగ్ అన్నారు. భవ నిర్మాణాలకు సంబంధించి పంచాయతీ అప్రూవల్ అయిందా లేదా, బకాయిలు చెల్లిస్తున్నారా? లేదా అన్ని వివరాలు లిఖిత పూర్వకంగా అందించాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి ఆదేశించామని తెలిపారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

**ప్రజాశక్తి - బద్వేలు**

పిడిఎఫ్ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తినరసింహారెడ్డిని, పోతుల నాగరాజును గెలిపించుకుందామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కళాశాలలు, పాఠశలాల్లో ప్రచారం నిర్వహించారు. ఐద్వా ఆధ్వర్యంలో సురేంద్రనగర్, పప్పుల వీధి, రాజుగారివీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నా పాలకులు మాత్రం చూసీ చూడనట్లు వ్యహరిస్తూ యువతకు తీరని ద్రోహం చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు కలిగిన ప్రొగ్రెసివ్ డెమోక్రసీ ఫ్రంట్ (పిడిఎఫ్) బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,35 లక్షల ఉద్యోగాలు ఓకే సారి భర్తీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు రోడ్డుమీద తిరుగుతున్నారని వాపోయారు.గతంలో శాసనమండలినే రద్దు చేయాలన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచే శాసనమండలిలో పిడిఎఫ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నీతి నిజాయితీ నిరాడంబరత కలిగిన వారు శాసనమండలికి ఎన్నికై ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రాయలసీమ ప్రాంతాల్లో కరువును శాశ్వతంగా దూరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి పట్టభద్రుల ఆలోచించి నిజాయితీగా ఓటు వేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోటీ చేస్తున్న పోతుల నాగరాజును, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు పొంగూరు నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు రమణారెడ్డి, గంగనపల్లి నాగార్జున, ఇమ్మానియేలు, సిఐటియు ఖాదర్ హుస్సేన్, నాయకులు ఓబులేసు, నరసింహ, రాయప్ప, గంప సుబ్బరాయుడు, మహిళా సంఘం నాయకులు రత్నమ్మ, అనంతమ్మ, గౌతమి, బాలమ్మ , మోక్షమ్మ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : డిఎంహెచ్ఒ

**ప్రజాశక్తి - వల్లూరు**

ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని అంటు వ్యాధులు ప్రబలకుంటా చూసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తోల గంగన్నపల్లి గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ ఫనింద్రతో కలిసి ప్రతి ఇల్లూ తిరిగి మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ లార్వా సర్వేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు పలుచోట్ల డ్రెయినేజీ సరిగా లేని చోట్ల మురుగు నీరు నిలిచిపోయిందని తెలిపారు. దాంతో దోమల ఉత్పత్తి పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదముందని పేర్కొన్నారు. ఎవరికైనా అనారోగ్యం కలిగితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించి అందుకు తగిన మందులను వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎంఒ వెంకటరెడ్డి, సిహెచ్ఒ వేణుగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కరిముల్లా, ఎంపిహెచ్‌సిఒ ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య, సూపర్‌వైజర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



మురుగునీటి కాల్వను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ నాగరాజు

## మెసెంజరే నిందితుడు
### ఎస్‌బిఐలో రూ.56 లక్షలు అపహరణ
### - కడప డిఎస్‌పి శివారెడ్డి వెల్లడి

**ప్రజాశక్తి-ఒంటిమిట్ట**

ఎస్‌బిఐలో పనిచేస్తున్న మెసెంజర్ లక్ష్మీనారాయణ అనే వ్యక్తే రూ.56 లక్షలు దోపిడీ చేశారని కడప డిఎస్‌పి శివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిందితుడు ఒంటిమిట్ట స్టేట్ బ్యాంక్‌లో 2014 నుంచి మెసెంజర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. బ్యాంకు వచ్చే ఖాతాదారుల ఐడి నుంచి లావాదేవీలు నడుపుతూ వారి ఖాతాలోని డబ్బులను తీయడం, వేయడం చేసేవాడని పేర్కొన్నారు. నమ్మకంగా ఉంటూ 2022 నుంచి బ్యాంకులో దోపిడీకి పాల్పడ్డారని వివరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ రెడ్డయ్యనాయుడు బ్యాంకు కెవైసిలో తన ఫోన్ నంబర్‌ను అటాచ్ చేయాలని ఇవ్వగా సుమారు రూ.56 లక్షలు అపహరించాడని విచారణలో తేలిందని డిఎస్‌పి చెప్పారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట సిఐ పురుషోత్తమ్‌రాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు, పోలీసులు పాల్గొన్నారు.

## చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి
### కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఇంటింటి చెత్త స్వీకరణలో ఎలాంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన మార్నింగ్ విజిట్‌లో భాగంగా కొండాయిపల్లి, విద్యుత్ నగర్, నెహ్రూ నగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఈస్ట్ జోన్‌కు సంబంధించిన పారిశుధ్య కార్మికుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఆ ప్రాంతంలో గార్బేజ్ పాయింట్లు ఎప్పటికప్పుడూ తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అనంతరం విద్యుత్‌నగర్, అంకాలమ్మ గుడి ముందు ఉన్నటువంటి కెసి కెనాల్ రక్షణ గోడను ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యుత్ నగర్ ప్రాంతాలలో రోడ్డు నిర్మాణ ఏర్పాట్లు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గుడి వెనుక భాగాన డ్రైన్ నిర్మాణ పనులను సజావుగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్



హోమ్‌గార్డు తల్లికి చెక్కును అందిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

## హోమ్‌గార్డు కుటుంబాలకు అండగా ఉంటాం


**ప్రజాశక్తి - కడప అర్బన్**

హోమ్‌గార్డు కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో హోమ్‌గార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన పి.హరికృష్ణ(హెచ్ జి 189) కుటుంబానికి ఎస్‌పి రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. హోమ్‌గార్డు తల్లి పి.అన్నపూర్ణమ్మకు శుక్రవారం చెక్కుతోపాటు రూ.10 వేల ఫ్లాగ్ ఫండ్‌ను ఎస్‌పి అందచేశారు. ఈ సందర్భంగా కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ పరిపాలనాధికారి ఎన్.జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్ పాల్గొన్నారు.

## కళాదర్శిని ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన జవహర్ బాబు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

యోగి వేమన విశ్వవిద్యాలయం కళా దర్శిని ఆర్ట్ గ్యాలరీని కేంద్ర కారాగార డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జవహర్ బాబు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన కళా ఖండాలను మెచ్చుకుని, సామాజిక, మానసిక రుగ్మతలను నివారించి, ఉత్తమ సమాజ నిర్మాణానికి కళలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ముఖ్యంగా యువత ఏదో ఒక కళలో ప్రావీణ్యం లేదా కనీస పరిచయం సంపాదించాలి పేర్కొన్నారు. గ్యాలరీ ఇంచార్జ్ డాక్టర్ కోట మృత్యుంజయరావు గ్యాలరీలో ఉన్న కళాఖండాలను గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్ బాబు, సీ.హెచ్. అప్పలచారి, బి. ఈరప్ప పాల్గొన్నారు.



కళాఖండాలను పరిశీలిస్తున్న జవహర్ బాబు

## పోటీ ప్రపంచంలో ముందుంచేది
# సమకాలీన జ్ఞానం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

సమకాలీన జ్ఞానం విద్యార్థులను పోటీ ప్రపంచంలో ముందు ఉంచుతుందని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వై. పి. వెంకట సుబ్బయ్య అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి(ఆప్స్కి) మార్గదర్శకత్వంలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ స్థాయి క్విజ్ ఛాంపియన్ షిప్ - 2023 పోటీలు శుక్రవారం శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆర్ట్స్ అండ్ కామర్స్ బిల్డింగ్ సెమినార్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య కార్యక్రమాలకే పరిమితం కాకుండా క్విజ్ లో పాల్గొనడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధిస్తారన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమకాలీన అంశాల పట్ల అవగాహనను కలిగి ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. (ఆప్స్కి) అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ బి. ఎల్లారెడ్డి మాట్లాడుతూ జ్ఞానం విలువ , దాని గొప్ప ప్రయోజనాల గురించి వివరించారు. క్విజ్ కో-ఆర్డినేటర్, ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఆర్.వి. జయంత్ కశ్యప్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనం కోసం క్విజ్ పోటీలు నిర్వహించడం శుభ సూచికమన్నారు. క్విజ్ పోటీలో పాల్గొనడానికి ఆసక్తితో హాజరైన పోటీదారులను అభినందించారు. నోడల్ ఆఫీసర్ ఎం. రమేష్ కుమార్ క్విజ్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యువ ప్రొఫెషనల్ ఎ. నగేష్ మాట్లాడుతూ రాయలసీమ, నెల్లూరు రీజియన్‌లోని వివిధ కళాశాలల నుంచి 22 బృందాలు క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో క్విజ్ నిర్వహణ కమిటీల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీటు బెల్టులు ధరించండి : ఎస్‌పి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

హెల్మెట్, సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్‌పి అన్బురాజన్ ఒక ప్రటనలో పేర్కొన్నారు. దీని వల్ల విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. కార్లు, జీపులు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన తెస్తున్నామని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని, తద్వారా ఎలాంటి ప్రమాదం ఉండదని పేర్కొన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలు ఆసరా కోల్పోయి రోడ్డున పడుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రహదారి భద్రత పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం 197 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 173 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, వాహన చోదకులపై 24 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి నరేన్ రామాంజులరెడ్డి

## ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు తగవు

**ప్రజాశక్తి - కడప**

ఎవరైనా సరే పాదయాత్ర చేస్తే ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెబుతారని, అలా చేయకుండా యువగళంలో కేవలం ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని చింతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం నాయకులు నారా లోకేష్ సాగిస్తున్న యువ గళం పాదయాత్ర అసత్య గళంగా మారిపోయిందని ఆరోపించారు. నేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. లోకేష్ పాదయాత్ర వల్ల ఎవరికి ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై బహిరంగ చర్చకు రావాలని ఈ సందర్భంగా సవాల్ విసిరారు. దిశా, దశ లేని లోకేష్ పాదయాత్ర 40 కిలోమీటర్లు చేసిన రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు ఐస్ క్రీమ్ రవి, గుత్తి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మోతుకూరు సుబ్బరాయుడు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## రేపు కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, గుంటూరు వారి ఆదేశాల మేరకు, కడపజిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఈనెల 5 నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి, కార్యదర్శి రామమూర్తి నాయుడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం10.30గంటలకు సర్వ సభ్య సమావేశం నేక్ నామ్ కళాక్షేత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి కడప బ్రాంచ్‌లో నమోదైన ప్రతిసభ్యుడూ హాజరుకావాలని పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారన్నారు. సమావేశానికి రాష్ట్ర పరిశీలకులు హాజరవుతారని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-చెన్నూరు**

స్థానిక దళితవాడకు చెందిన దేవగుడి చిన్నా (37) అనే యువకుడు అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. పేద కుటుంబం కావడంతో అతడి అంత్యక్రియల కోసం వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి స్పందించి పోచమరెడ్డి ఛారిటబుల్‌ట్రస్ట్ ద్వారా రూ.50 వేలు ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెద్దలగాళ్ల భాస్కర్, వై. పుల్లయ్య, ఇళ్లూరు రవి, వై. శ్రీను పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న వైసిపి నాయకులు


డ్రెయినేజీ కాలువలో నిలిచిన మురుగునీరు

## బద్రిపల్లెలో అధ్వానంగా డ్రెయినేజీ కాలువలు

**ప్రజాశక్తి - చాపాడు**

మండల పరిధిలోని బద్రిపల్లి పాథమికోన్నత పాఠశాల సమీపంలో, నెర్రవాడ గ్రామానికి వెళ్లే రహదారిలో డ్రెయినేజీ కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది. చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీరు ఎటూ వెళ్లలేని స్థితి నెలకొంది. మురుగు నీరు కాలువల్లో నిల్వ ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీ కాల్వ అందుబాటులో ఉన్నప్పటికీ దిగువకు నీరు ప్రవహించేందుకు మార్గం లేకపోడంతో రోడ్డుపై దుర్గంధం ఏర్పడింది. దారిన వెళ్లే ప్రజలు, విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. కాలువలో పూడిక తీత పనులు చేపట్టకపోడంతో పారిశుధ్య లోపం కన్పిస్తోంది. సోమాపురానికి వెళ్లే దారిలో రెండేళ్ల కిందట డ్రెయినేజీ కోసం కాల్వను తవ్వి తరువాత పట్టించుకోలేదు. దీంతో మురుగు నీరు పూర్తిగా పాఠశాల సమీపంలో నిల్వ ఉంటోంది. రోజూ సాయంత్రమైతే దోమలు అధికమై చుట్టుపక్కవారు వాటి బారిన పడి రోగాలపాలవుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీలో చర్యలు చేపట్టి డ్రైనేజీ కాలువ మురుగునీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో దోమలు వృద్ధి చెంది అనారోగ్య పాలు కావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## విచ్చలవిడిగా పొగాకు విక్రయాలు

**ప్రజాశక్తి -ఖాజీపేట**

పట్టణంలోని వివిధ టీ అంగళ్లలో గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలు విచ్చలవిడిగా సాగిస్తున్నారు. టీ దుకాణాల్లో ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నా పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ప్రజల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. గుట్కా అమ్మకాల విక్రయాలు గురించి పోలీస్ సిబ్బందికి తెలిసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా పైగా దుకాణదారులతోనే సన్నిహితంగా మెలుగుతుండడం గమనార్హం. నిషేధిత ఉత్పత్తులను అరికట్టాల్సిన పోలీసులే చూసి చూడనట్లుగా వ్యహరిస్తుండడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధితాధికారులు స్పందించి గుట్కా విక్రయాలు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. అగ్రహారం సమీప బ్యాంకు వద్దే కొందరు మందుబాబుల ఆగడాలు అధికమవుతున్నాయని, పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు విన్నవిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాశక్తి-చక్రాయపేట**

మండలంలోని నాగులగుట్టపల్లి 33కెవి ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని ఎఇ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామస్తులు, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.


రైతులతో మాట్లాడుతున్న జెసి సాయికాంత్‌వర్మ

## శనగ రైతులు అధైర్యపడవద్దు : జెసి

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

మార్కెట్ యార్డులో శనగ పంటను విక్రయించే రైతులు అధైర్యపడవద్దని జాయింట్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మార్కెట్ యార్డులో శనగ పంట రైతులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు అమ్మితే మీకు రావలసిన నగదును సంబంధిత రైతు ఖాతాకు పంపుతారన్నారు. రెండు వారాలలో అమౌంట్ జమ అవుతుందన్నారు. ఆయన వెంట ఆర్‌డిఒ శ్రీనివాసులు, మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్ర శేఖర్ రెడ్డి, సర్వేయర్ హరి, మార్కెట్ యార్డ్ అధికారులు, మార్క్ ఫెడ్ ఉన్నారు.

## 8న మహిళా ఉద్యోగులకు పాటల పోటీలు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, జిల్లా మహిళా విభాగం చైర్మన్ శాంతమ్మ, కన్వీనర్ భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల జ్యోతి, జిల్లా జాయింట్ సెక్రటరి జయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నగర జాయింట్ సెక్రటరీ సుహాసిని, మహిళా విభాగం గౌరీ, జ్యోతి ఆధ్వర్యంలో జియాన్ కళాశాల మైదానంలో ఈనెల 6,7 తేదీల్లో సాయంత్రం 3 గంటలకు జిల్లాలో పని చేస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. అన్ని శాఖల ఉద్యోగులు ఈ ఆటల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

## రెండు వికెట్ల తేడాతో 'ఎ' జట్టు విజయం

**ప్రజాశక్తి - కడప**

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కెఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన అండర్ -23 మాయచ్‌లో రెండు వికెట్ల తేడాతో టీమ్-ఎ జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచిన అండర్-23 టీం-ఏ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన అండర్-23 టీం-బి జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 21.3 ఓవర్లను ఎదుర్కొని 99 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని ఎల్. కళ్యాణ్ కృష్ణ 16, ఇంద్రసేనారెడ్డి 15 పరుగులు చేశారు. టీం-బి జట్టులోని ఎం. ధనుష్ 4,ఎం. చెన్నారెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 100 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీం-ఏ జట్టు 21.4 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసి రెండు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆ జట్టులోని కె. మారుతి శంకరాచారి 26, ఎం. శ్రీనివాసుల రెడ్డి 15 పరుగులు చేశారు. టీం-బి జట్టులోని షేక్ ఆదిల్ హుస్సేన్ 3, నిత్య, పృధ్వి లు చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

## సమస్యలపై చర్చిద్దాం : ఎమ్మెల్సీ

**ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్**

చట్ట సభల్లో ప్రయివేటు విద్యా సంస్థల సమస్యలను చర్చించేందుకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి.రామచంద్రారెడ్డికి మద్దతు తెలపాలని కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఓ ప్రయివేటు కల్యాణ మండపంలో పట్టణంలోని ప్రయివేట్ విద్యా సంస్థల అధినేతలు, ఉపాధ్యాయులతో అపుస్మా జిల్లా కార్యదర్శి రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయివేటు విద్యా సంస్థలను, టీచర్లను రెండు కళ్లలాగా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, బాలాజీ విద్యా సంస్థల అధినేత బి.రవీంద్రారెడ్డి, సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ పాలా నాగేశ్వర్‌రెడ్డి, వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డివి సుబ్బారెడ్డి, జమ్మలమడుగు అపుష్మ అధ్యక్షులు రాఘవేంద్ర రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని సన్మానించారు.

# వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి : సిపిఎం



కట్టెలపై అన్నవండి నిరసన తెలియజేస్తున్న మహిళలు

**ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల వంట గ్యాస్ రూ.50, వాణిజ్య సిలిండర్‌పై రూ.350 పెంచడం దారుణమని, వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. మహిళలు కట్టెల పొయ్యి వెలిగించి అన్న వండి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భగా సిపిఎం మండల కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని చెప్పారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలతో అల్లాడుతున్నా ప్రజలపై గ్యాస్ భారం మోపడం సరైందని కాదన్నారు. పేదల కొట్టి పెద్దలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని, మోడీ సర్కారును గద్దె దింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలు త్వరలోనే ఎండగడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్యా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసీయాబేగం, మండల అధ్యక్షురాలు వరలక్ష్మమ్మ, కెవిపిఎస్ మండల నాయకులు కుసులూరు రవి, పార్టీ సభ్యులు మేరి,వీరయ్య ఆవాజ్ మండల్ నాయకులు మాబు, మహబూబ్ పీరా, బాల గురయ్య పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్

**వేంపల్లె :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వినియోగదారులకు రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంచినందుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నల్ల జెండాలు, బ్యాడ్జీలు ధరించి వంట గ్యాస్ సిలిండర్లకు వర్ధంతి నిర్వహించారు. 'బిజెపి డౌన్ డౌన్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ నైతృత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పదేపదే వంట గ్యాస్ ధర పెంచడం పరిపాటైందని వాపోయారు. మార్చి 1న వంట గ్యాస్ సిలిండరు ధరను రూ 50, వాణిజ్య సిలిండరు ధరను రూ 350 పెంచడం గర్హనీయమని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడి చమురు ధర 90 డాలర్లు ఉన్నప్పటికీ వంట గ్యాస్ ధర రూ. 1200 కావడం దారుణమన్నారు. గృహిణులు వంట గదిలోకి పోవాలంటే భయపడి పోతున్నారని, కంట తడి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో అచ్చేదీన్‌కు బదులు చచ్చే దినాలు దాపురించాయని శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ముడి చమురు ధర 114 డాలర్లు ఉండగా, రూ 410 లకు వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పులివెందుల ఇన్‌ఛార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, సత్తార్, సుబ్రమణ్యం శర్మ, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పూల నజీర్, అరిఫుల్లా, విజయ భాస్కర్, అన్వర్, చార్లెస్ శ్యామల దేవి, హసీన, సాయి, జయరామిరెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ ఉత్తన్న, నరసింహారెడ్డి, బద్రీ, వెంకటేష్, రావయ్య పాల్గొన్నారు.

**ఆప్ ఆధ్వర్యంలో..** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పులివెందుల ఇన్‌ఛార్జి దాదాపీర్, రైతు విభాగం కన్వీనర్ మౌలాలి, పీరుబాష, హిదాయతుల్లా పాల్గొన్నారు.

# 151 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తాం : పిఆర్

**ప్రజాశక్తి- జమ్మలమడుగు**

రాబోయే ఎన్నికల్లో వైసిపి 151 సీట్లకుపైనే గెల్చుకుని తీరుతుందని మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయి శివాని కల్యాణ మండపంలో పెద్దముడియం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తానని చంద్రబాబునాయుడు ప్రజలకు హామీ ఇవ్వడం ఎంతవరకు సబబన్నారు. చంద్రబాబు వాస్తవాలను ప్రజలకు వివరించి విష ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. పొన్నపురెడ్డి కుటుంబానికి అండగా ఉన్న నాయకులకు, కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు సహకారం అందించిన జడ్‌పిటిసిలు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. 18 ఎమ్మెల్సీ స్థానాలకు గాను 14 మందికి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసి వైసిపి బిసి, ఎస్‌సి, మైనార్టీ పక్షపాతిగా మరోమారు రుజువు చేసిందని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వర్గంతో విభేదాలు లేకుండా సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమ్మలమడుగు


సమావేశంలో మాట్లాడుతున్న పి.రామసుబ్బారెడ్డి

నియోజకవర్గానికి స్టీల్ ప్లాంట్ ప్రారంభించడంతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న అనేక బిల్లులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెల్లించారన్నారు. కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, యువ నాయకులు వెంకట శివారెడ్డి, నాగ శివారెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు : పిఒ


మాట్లాడుతున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

**ప్రజాశక్తి - చక్రాయపేట**

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని, ప్రతి విద్యార్థీ ఇష్టపడి చదవాలని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగులగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహాదేవపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయాలను ఆయన సందర్శించారు. అక్కడే ఉన్న విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. సమాజంలో విద్యకు మించిన ధనం మరొకటి లేదని పేర్కొన్నారు. సమాజం మరింత పురోగతి చెందాలన్నా, కుటుంబాలలో పేదరికం పోవాలన్నా చదువు ఒకటే మార్గమని చెప్పారు. ప్రతి విద్యార్థీ ఉన్నత లక్ష్యంతోపాటు ఇష్టపడి చదవాలనే తపన ఉండాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే చదువు పైన మనసు, దృష్టి నిమగ్నమవ్వాలన్నారు. మన మనస్సును, మైండ్‌ను అందుపులో ఉంచుకుంటే విజయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ రజనీకాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ మూర్తి, రవి కుమార్, కెజిబివి ప్రిన్సిపల్ పర్వీన్, టీచర్ శివారెడ్డి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిబిఐటి కళాశాల కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి, బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

# సిబిఐటిలో ఘనంగా క్రీడా దినోత్సవం

**ప్రజాశక్తి - చాపాడు**

స్థానిక సిబిఐటి కళాశాలలో శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని ఏంతో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 20 రోజులుగా కబడ్డీ, వాలీబాల్, చెస్, క్రికెట్, త్రోబాల్, 100,400 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్ వంటి అనేక క్రీడలను నిర్వహించారు. విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా ఈ క్రీడలలో పాల్గొన్నారు. క్రీడాదినోత్సవానికి ముఖ్య అతిధులుగా సిబిఐటి ప్రెసిడెంట్ కె. మాధవి, ఛైర్మన్ డాక్టర్ వి. జయచంద్రా రెడ్డి ఐడిపిఎస్ ప్రిన్సిపల్ బి. రవీంద్ర కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని, ప్రభుత్వం క్రీడల పట్ల ఎంతో ప్రోత్సాహం ఇస్తోందని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు క్రీడలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పతకాలు సాధించారని చెప్పారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

**వల్లూరు :** విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత విద్య అభ్యసించడానికి సులభతరంగా ఉంటుందని కడప డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని లిల్లెమ్మతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతను సాధించాలని అప్పుడే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పరీక్షలను పర్యవేక్షిస్తున్న విద్యాశాఖాధికారి

## 9 నుంచి ఉద్యమం

**కడప అర్బన్ :** ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తప్పని పరిస్థితులలో ఈనెల 9 నుంచి ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ జీవన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్, కోశాధికారి రోనాల్డ్, ఉపాధ్యక్షులు పురుషోత్తం తెలిపారు. శుక్రవారం కడప డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆందోళన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నామని, ఇది ప్రభుత్వానికి వ్యతిరేక పోరాటం కాదని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న పోరాటమని తెలిపారు. స్వయాన ఉద్యోగ సంఘాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కూడా అమలు కాకపోతే ఎవరికి చెప్పుకోవాలనే అర్థం కాని పరిస్థితులలోనే ఉద్యమానికి సిద్ధపడ్డామని పేర్కొన్నారు.

## రెడ్యంను పరామర్శించిన తులసిరెడ్డి

**ఖాజీపేట :** టిడిపి సీనియన్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి గుండెపోటుకు గురికావడంతో శుక్రవారం పిసిసి మీడియా కమిటీ చైర్మన్ తులసిరెడ్డి ఆయన్ను శుక్రవారం స్వగృహంలో కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాస రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్తార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్యామలా దేవి, మసికా భేగం, లోకేశ్వరి, జయమ్మ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

### - పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

**ప్రజాశక్తి - వేంపల్లె**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పని చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వేంపల్లెలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 సూత్రాల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. రూ. 6 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ చేస్తామని తెలిపారు. వంట గ్యాస్ రూ 500 కే సరఫరా చేస్తామని చెప్పారు. ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు రూ 6వేలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు చేస్తాంమన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం, దుగారాజపట్నం ఓడరేవు, పొలవరం విశాఖ మెట్రో, విజయవాడ మెట్రో, విశాఖ రైల్వే జోన్, విభజన చట్టంలో పేర్కొన్నబడిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గురించి ప్రజలకు తెలియజేయాలని కోరారు. హత్ సే హత్ జోడో అనే కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి న్యాయం చేస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలతో పాటు అయా కులాల వారి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పాటు పడిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఈ విస్తృత సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, జిల్లా మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, పులివెందుల అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి, సత్తార్, సుబ్రమణ్యం శర్మ, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పూల నజీర్, అరిఫుల్లా, విజయ భాస్కర్, అన్వర్, చార్లెస్ శ్యామల దేవి, హసీన, సాయి, జయరామిరెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ ఉత్తన్న, నరసింహారెడ్డి, బద్రీ, వెంకటేష్, రామయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రీసోర్స్ పర్సన్

## సమయపాలన ద్వారానే లక్ష్య సాధన

**ప్రజాశక్తి- జమ్మలమడుగు**

విద్యార్థులు సమయపాలన ద్వారానే లక్ష్యసాధన సాధ్యమవుతుందని పవి ఎన్జీవో ఫౌండర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారంప్రోగ్రెస్సివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటివ్ ఎన్జీవో అధ్వర్యంలో జమ్మలమడుగులోని జాన్స్ హైస్కూల్ లో 10 వ తరగతి విద్యార్థులకు టైం మేనేజిమెంట్ (సమయపాలన) పైన వర్కుషాప్ నిర్వహించారు. ఇందులో రిసోర్స్ పర్సన్స్ విద్యార్థులకు సమయాన్ని ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకోవడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాలను ఎలా చేరుకోగలుగుతారు, సమయాన్ని వ్యర్థం చేసే పనులకు ఏవిధంగా దూరంగా ఉండాలని, ప్రాధ్యానత క్రమంలో పనులను చేయడం ఏలా అలవాటు చేసుకోవాలో వివరించారు. వీడియోల ప్రదర్శన, అనుభవపూర్వకమైన కృత్యాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో వారి తరువాతి భవిష్యత్తులో ఏవిధంగా ఉండాలి అనే స్పష్టతను కల్పించారు. కరెస్పాండంట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు ఇటువంటి ఉపయోగ కరమైన కార్యక్రమం నిర్వహిస్తున్న పవి ఎన్జీవోకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. పవి ఎన్జీవో ఫౌండర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమానికి కొనసాగింపుగా విద్యార్థులకు ఎటువంటి సహకారం అవసరమైనా పవి ఎన్జీవో అందిస్తుందని, అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ఎన్‌జిఒ హోమ్ భవనం ప్రారంభం

**ప్రొద్దుటూరు :** స్థానిక శివాలయం రోడ్డులోని శ్రీకృష్ణ ఆలయా వద్దనున్న ఎన్‌జిఒ హోమ్‌లో కార్యాలయ గదిని మార్పు చేసి ఏర్పాటు చేశారని, రాష్ట్ర ఎన్‌జిఒ సంఘం నాయకులు ఆదివారం వచ్చి ప్రారంభిస్తారని, తాలుకా ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమకు అపరిష్కృతంగా ఉన్న సమస్యలు చాలా ఉన్నాయని సమిష్టిగా పోరాడాల్సిన అవసమెంతైనా ఉందని పేర్కొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం

**ప్రజాశక్తి-ఎర్రగుంట్ల**

సుందరయ్యనగర్‌లోని పద్మావతి పురంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామివారికి ఆలయ కమిటీ సభ్యులు కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణతో సుదర్శన యాగం, సుప్రభాత సేవ, శ్రీ లక్ష్మీ నారాయణ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని అనేక రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి కల్యాణానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వారికి అన్నదానం చేశారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి- ప్రొద్దుటూరు**

పట్టణ పరిదిలోని 22వ వార్డులో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. 22వ వార్డు ఇన్‌ఛార్జి హిదాయతుల్లా ఆధ్వర్యంలో ప్రారంభించిన కార్యక్రమంలో వైఎస్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలం ఆరంభమైందని ఎండలు మండిపోతున్నాయని, ఇలాంటి తరుణంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రం చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. పాదచారులు వాహనదారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ కమాల్‌బాష, వడ్ల దాదాపీర్, కశిరెడ్డి మహేశ్వరరెడ్డి, గురునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.


చలివేంద్రం ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ బంగారెడ్డి